జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 13-12-2025 పేజీలు : 06



## కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



### జిల్లాలో పంచాయతీ పోరు రసవత్తరం

### ముగిసిన రెండో దశ ప్రచారం

# ప్రలోభాల పర్వం

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 12 :

పల్లె పోరు కరీంనగర్ జిల్లాలో రసవత్తరంగా సాగుతోంది. సమయం లేదు మిత్రమా.. అంటూ బరిలో ఉన్న అభ్యర్థులు తమ అనుచరులను పరుగులు పెట్టిస్తున్నారు. తొలి పంచాయతీ ఎన్నికల్లో తొలి అంకం ముగిసింది. ఐదు మండలాల్లో 79.57 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండో విడత ఎన్నికలు ఆదివారం నిర్వహించడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుండగా, పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను తమవైపు ఉండే విధంగా ప్రలోభాలకు గురిచేయడం మొదలెట్టారు. పంచాయతీ ఎన్నికల్లో రెండో విడత ప్రచారానికి శుక్రవారం ముగిసిపోవడంతో ఓటుకు రేటు కడుతూ గంపగుత్తగా ఓట్లు కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. భారీగా మద్యం, డబ్బుల ప్రవాహం ఓట్లను తమ ఒడ్డుకు చేర్చుతుందని అభ్యర్థులు భావిస్తున్నారు. రెండో విడతలోని గ్రామాల నుంచి ఉద్యోగాలు, చదువులు, ఉపాధి రీత్యా హైదరాబాద్, బెంగళూర్, పూణే, ముంబాయి, చెన్నై వంటి ప్రాంతాలకు వెళ్లిన వారిని రప్పిస్తున్నారు. గ్రామాల్లో ఉన్న తమ బంధువుల ద్వారా రవాణా ఖర్చులు పంపిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్నవారికి ఓటింగ్‌కు వచ్చే విధంగా వాహనాలను ఏర్పాటు చేశారు. గెలుపోటములను ప్రభావితం చేసే వలస ఓట్లను రప్పించడానికి ప్రత్యేకంగా బృందాలను కూడా ఏర్పాటు చేసుకున్నారు.



### శుక్రవారం సభతో మహిళల్లో

# ఆరోగ్యంపై అవగాహన

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):

శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

2 లో..

# కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజా జ్యోతి), డిసెంబర్-12:** అభివృద్ధి పనులకు ఆటంకంగా కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలోని పురపాలక కార్యాలయం, బాలికల ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో ఆర్%డ%బీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ఎంపిడిఓ కార్యాలయ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి వరకు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు డిసెంబర్ 16 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి వద్ద అవసరమైన డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రతిపాదనలు



అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ పాత భవనాలను వెంటనే తొలగించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆర్%డ%బీ డి.ఈ. రవికిరణ్ ,ఏఈ గుణశేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏ ఈ కిషోర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఆలీమొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్

**జిల్లా జడ్జి సునీత కుంచాల ప్రారంభించి సేవలను పరిశీలన**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), డిసెంబర్ 12:** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి కుటుంబ సభ్యులు న్యాయ సంబంధిత సహాయాన్ని సులభంగా పొందేందుకు లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గౌరవనీయ జిల్లా జడ్జి శ్రీమతి సునీత కుంచాల , ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తో కలిసి ఈ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న చికిత్సా సౌకర్యాలు, విభాగాల పనితీరు, శుభ్రత, అత్యవసర సేవలు ఇలా అనేక అంశాలను సూపరింటెండెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, "ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి. తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రులు




ముందుంటున్నాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, న్యాయ సేవాధికారులు పాల్గొన్నారు. జనసామాన్యానికి న్యాయ అవగాహన పెంపొందించే దిశగా ఈ హెల్ప్ డెస్క్ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు.

# శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవితా కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టిఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో పత్రికా విలేకరుల పక్షపాత ధోరణి

**చొప్పదండి, డిసెంబర్ 12 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలో కొందరు పత్రికా విలేకరులు పక్షపాత ధోరణి తో వ్యవహరించడం పట్ల పలువురు తమ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆరోపణలకు సంబంధించిన కంటెంట్ వచ్చినప్పుడు వివరణ తీసుకొని రాయాల్సింది పోయి పక్షపాత ధోరణితో వార్తలు రాయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. నిజా నిజాలు తెలుసుకొని వార్తలు రాయాలని, వార్తలు రాసే అవగాహన లేకుంటే అనుభవజ్ఞులు, సీనియర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఒక పత్రిక విలేఖరి ఇసుక వ్యాపారులను, మొరం వ్యాపారులను బెదిరించి బిల్డింగ్ కట్టుకున్నాడని, దీనికోసం నాయకుల వద్ద చందాలు కూడా వసూలు చేశాడని ఆరోపిస్తున్నారు. మరొక విలేఖరి మూడ శాస్త్రిని జీవనోపాధిగా మలుచుకొని లగ్జరీ జీవితం అనుభవిస్తున్నాడని, పాత్రికేయ వృత్తిని తనకు కష్టమర్లు పెంచుకునేందుకు ఉపయోగిస్తున్నాడని విమర్శిస్తున్నారు. మరొక విలేఖరి తన కొడుకు గంజాయి కేసులో పట్టుబడ్డప్పటికీ తానేదో సమాజసేవ చేస్తున్నట్లు భావిస్తున్నాడని అన్నారు. తామే అసలైన మీడియా అన్నట్లుగా కొందరు ప్రవర్తిస్తున్నారని, ఆ భ్రమలోంచి బయటికి రావాలని హితవు పలికారు. తాగిపిచ్చి తినిపించే నాయకుల వార్తలు రాయడం, సామాన్యుల వార్తలను పట్టించుకోకపోవడం పక్షపాత ధోరణి కిందికి వస్తుందని అన్నారు. వ్యక్తిగతంగా దిగజారకుండా జర్నలిజం ప్రమాణాలు కాపాడాలని సూచిస్తున్నారు.

## తల్లిని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు నిరాధారం

**చొప్పదండి, డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):** తన తల్లి బాగోగులు తాను పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు నిరాధారమని ప్రముఖ పాత్రికేయుడు ఆరెల్లి శ్రీనివాస్ ఇటీవల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ముగ్గురం కలిసే తల్లిని పోషిస్తున్నామని, ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో హాస్పిటల్లో చేర్పించినట్లు తెలిపారు. అనంతరం ఇంటికి తీసుకువచ్చి తల్లికి అందరం కలిసికట్టుగానే సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఆరెల్లి చంద్రశేఖర్ వద్ద అమ్మకు సంబంధించిన నగలు ,డబ్బు ఉన్నాయని తమకు ఇవ్వకుండా, లెక్కలు చెప్పకుండా బెదిరిస్తున్నాడని తెలిపారు.

## నేడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

**చొప్పదండి, డిసెంబర్ 12(ప్రజాజ్యోతి):** జవహర్ నవోదయ విద్యాలయం 2026%-%27 విద్యాసంవత్సరం ఆరవ తరగతి ప్రవేశపరీక్ష ఈ నెల 13వ తేదీ ఉదయం 11:30 గం.ల నుంచి మధ్యాహ్నం 1:30 గం.ల వరకు నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ కే. బ్రహ్మానందరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 6,892 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు.

## కరాటేలో జాతీయ స్థాయికి అక్షర స్కూల్ విద్యార్థులు

**రామడుగు,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఇటీవల వికారాబాద్లో జరిగిన ఎస్ జి ఎఫ్ పోటీల్లో కరాటే విభాగంలో రామడుగు మండలం గోపాలరావుపేట అక్షర స్కూల్ విద్యార్థినిలు అయిన తూడి అక్షర, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయికి ఎన్నికయింది.అలాగే గుంటి శ్రీనిధి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించింది.వరుసగా ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో రెండు సార్లు జాతీయ స్థాయికి పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునీందర్,కరాటే మాస్టర్ రాజు విద్యార్థులను అభినందించారు.



## హస్తకళలను ప్రోత్సహించాలి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణా రాష్ట్రం చరిత్ర సంస్కృతిలో భాగంగా ఇక్కడి హస్తకళలను ప్రోత్సహించాలని ప్రముఖ చరిత్రకారుడు సంకేపల్లి నాగేంద్ర శర్మ పిలుపు నిచ్చారు. జాతీయ హస్త కళల వారోత్సవాలను పురస్కరించు కొని కరీంనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ హస్తకళల విక్రయశాలలో శుక్రవారం నాడు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా శర్మ హాజరయ్యారు. 2023 లో అప్పటి జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ ఆధ్వర్యంలో కరీంనగర్ మార్కెట్ రోడ్ లో సొంత భవనాలలో ప్రభుత్వ హస్త కళల విక్రయశాల ఏర్పాటైంది. కరీంనగర్ పిలిగ్రి వెండి నగిషీ కళ విశ్వవ్యాప్తంగా పేరు గాంచింది, ప్రధాని ఇటీవల జరిగిన మన్ కీ బాత్ లో ఈ కళాకారుల నైపుణ్యాలను ప్రశంసించారని శర్మ గుర్తు చేశారు. మేనేజర్ ఎన్. శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రభుత్వ గంజి ఉన్నత పాఠశాల కు చెందిన 50 మంది విద్యార్థులు విక్రయశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన పెయింటింగ్, వ్యాస రచన పోటీలలో నెగ్గిన విద్యార్థులకు మేనేజర్ శ్రీనివాస్ జ్ఞాపికలను అందజేశారు. కరీంనగర్ విక్రయశాలలో నిర్మల్ బొమ్మలు, ఇతర ప్రాంతాల కళాకృతులను, ఇత్తడి విగ్రహాలు, నారాయణపేట, పోచంపల్లి లలో తయారు చేసిన వస్త్రాలను అమ్మకాలకు ఉంచామని మేనేజర్ శ్రీనివాస్ చెప్పారు. సిబ్బంది అరుణ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు. కరీంనగర్ ఫిలిగ్రి కళాకారులు హారిక, ప్రవీణ్ కుమార్ లు ఆహ్వానం మేరకు హాజరై ఫిలిగ్రీ వస్తువుల తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరించారు.




## నాగయ్యపల్లి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుతో మల్లేశం విజయం



**వేములవాడ డిసెంబర్, 12:ప్రజాజ్యోతి:**
విజయోత్సవ ర్యాలీ తర్వాత ఇంటికి వెళ్తున్న మార్కెట్ కమిటీచైర్మన్ రొండి రాజు పై కత్తులతో దాడి తలకు తీవ్రమయిన గాయాలు వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలింపుఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ఆసుపత్రిలో పరామర్శ

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వీణవంక డిసెంబర్ 12,( ప్రజాజ్యోతి):**
వీణవంక మండల కేంద్రానికి చెందిన సమిళ్ల దేవానంద్ అనారోగ్య కారణాలతో గురువారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి వీణవంక మాల సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయల నగదు అందజేశారు.మాల కులస్తులు ఒక సంఘంగా ఏర్పడి ఐక్యతతో సంఘంలోని సభ్యులకి ఏ ఆపద వచ్చినా ఆర్థికంగా అందరూ ఏకమై ఆదుకునే విధానానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు వోరెం రవీందర్,శ్యామ్, మధు, భానుచందర్,సురేష్, మాదాసు సునిల్,లడ్డు, సమిల్ల ప్రకాష్, భోగం పేతురు,సాగర్, నాగరాజు,రాజు, పింటు,వేణు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో హంసిని ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్లో సైన్స్ ఫెయిర్

**వేములవాడ డిసెంబర్, 12:ప్రజాజ్యోతి:**
వేములవాడ పట్టణంలోని హంసిని ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో సైన్స్ ఫెయిర్ ను విద్యార్థులు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించే పరికరాలు, నమూనాలను ప్రదర్శించగా సందర్శకుల ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ ప్రత్యేకంగా సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు జడ్జిలుగా వ్యవహరించడంఈసైన్స్ఫెయిర్లోప్రత్యేకఆకర్షణగానిలిచింది. విద్యార్థుల నైపుణ్యం, శాస్త్రీయ ఆలోచనలను వెలుగులోకి తీసుకువచ్చిన ఈ ఫెయిర్ ను స్కూల్ యాజమాన్యం విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్, నాయకులు రేకుల మల్లికార్జున్, శ్రీకాంత్, కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## కూచిపూడి, కర్రసాము లో దిట్ట ప్రజ్ఞసిద్ధి

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ నగరంలోని కోతిరాంపూర్ కు చెందిన గొర్రె దీప సంపత్ కుమార్ ల కూతురు ప్రజ్ఞసిద్ధి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 4వ తరగతి చదువుతుంది, సాధారణంగా ఒకటో తరగతి చదివే పిల్లలు చిన్న చిన్న పాఠాలు నేర్చుకుంటూ ఆడుతూ పడుతుంటారు, కానీ ఈ చిన్నారి ప్రజ్ఞసిద్ధి మాత్రం తన తల్లిదండ్రుల ప్రొచ్చాహం తో 1వ తరగతినుండే కరీంనగర్ బాల భవన్ విద్యార్థిగా శాస్త్రియనృత్యం కూచిపూడి తో పాటు మార్షల్ ఆర్ట్స్ కర్రసాములో ఆదరగొడుతుంది పట్టుమని పదేళ్లు నిండకుండానే కరీంనగర్ లోని కళావేదికలపై నాట్యమాడి ఆకర్షస్తుంది, చదువులో చురుగ్గా రాణిస్తూనే సంగీత సవ్వడికి పాదాలతో లయ కలుపుతుంది, ఇప్పటివరకు కరీంనగర్ కలెక్టరేట్ అడిటోరియంలో మూడు సార్లు, కళాభారతి లో ఒక సారి నృత్యప్రదర్శన ప్రదర్శించింది, 2 జూన్2025 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పోలీస్ పరెడ్ గ్రౌండ్ లో మార్షల్ ఆర్ట్స్ కర్రసాము ప్రదర్శన ప్రదర్శించి ఉన్నతాదికారులతో పాటు పలువురిని ఆకట్టుకుంటుంది, పలు ప్రశంస పత్రాలు అందుకుంది. -





**ప్రజ్ఞసిద్ధి** ః క్లాసిక్ డాన్స్ అంటే నాకు చాలా ఇష్టం, క్లాసిక్ డాన్స్ తో పాటు సంగీతం మార్షల్ ఆర్ట్స్ కర్రసాము నేర్చుకుంటున్నాను, నా చదువుతో పాటు కూచిపూడి, సంగీతం, ఆత్మరక్షణ కర్రసాము ఇవి కూడా నా చదువులో భాగమే, ఇంకా పెద్ద పెద్ద వేదికల పైన ప్రదర్శనలు ప్రదర్శించాలని ఉంది.

## నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతా

### బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి- సర్పంచ్ అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):**
ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆ గ్రామ సర్పంచి అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టంచేశారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం ముగిసిన నేపథ్యంలో నర్సక్క పేట గ్రామంలో బోల్ల రజిత రామచంద్ర రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామాభివృద్ధి లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీలో నిలిచిన తనను ఆశీర్వదించి, బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని బోల్ల రజిత రామచంద్రారెడ్డి కోరారు. పట్టభద్రురాలైన తనకు గ్రామ సమస్యలపై అవగాహన ఉందని, గ్రామ అభివృద్ధి , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని రజిత తెలిపారు. సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా , అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికతో ముందు కొనసాగుతానని తెలిపారు. ప్రధానంగా రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులు, మురికి కాలువలు , వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ , చెత్త కోసం డంపు యార్డ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ , స్మశాన వాటిక , అంగన్వాడి సెంటర్, ప్రజా ఆరోగ్య కేంద్రం , ఓపెన్ జిమ్ , క్రీడా ప్రాంగణం వంటి మౌలిక వసతుల ఏర్పాటు ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె హామీ ఇచ్చారు .అన్ని వర్గాల



ప్రజలు, యువకులు, రైతులు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు , నిరుపేద కుటుంబాలు , విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల అభివృద్ధి కోసం , ఆయా కుల వృత్తుల ఉపాధి కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో, రుణాలు ఇప్పించడానికి, ఆయా కులాల ప్రజలను ఆదుకోవడానికి తగిన సహయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉపాధి మార్గాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా, ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు , ప్రజా ప్రతినిధులు, అధికారులసహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మండలంలోనే నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని బోల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.. జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు సహకరించి ,ఈసారి తనకు సర్పంచిగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, 14వ తేదీ ఆదివారం రోజున జరిగే పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు (క్రమ సంఖ్య 3) కు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బోల్ల రజిత రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా గ్రామ ఓటర్లను కోరారు.

# ఆలీఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన కార్యక్రమం

## -బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం-సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు సుచరిత




**ముత్తారం డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** మండలంలోని మండల సమైక్య మీటింగ్ నందు మరియు ముత్తారం మరియు అడవి శ్రీరాంపూర్ గ్రామాలలో అలీఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రంలోని మహిళా సంఘ సభ్యులకు బాల్ వివాహ్ ముక్త్ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి వివరిస్తూ అమ్మాయికి 18 సంవత్సరాలు మరియు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తిగా నిండకముందు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి యొక్క నష్టాలను గురించి మరియు బాల్య వివాహాలను అరికట్టడానికి ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళల కోసం పనిచేసే హెల్ప్ లైన్ నెంబర్ 181 సఖి సేవల గురించి మరియు పోక్సో చట్టం లింగ సమానత్వం, బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత మరియు మత్తు పదార్థాల ప్రభావ అంశం మరియు దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14446 గురించి వివరించడం జరిగింది. 14567, 112, మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం స్వరూప రాణి, మండల సమైక్య అధ్యక్షురాలు, నశాముక్త్ భారత్ కమ్యూనిట ఎడ్యుకేటర్, పాల్గొన్నారు.

# యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే 2025 అవగాహన కార్యక్రమం, హెల్ప్‌డెస్క్ ప్రారంభం




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ గారి ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ పి.లక్ష్మణాచారి గారి సూచనల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే 2025 సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులకు అవసరమైన సమాచారం, సేవలను ఒకే చోట అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించడం జరిగింది. ప్రజలకు ఉచిత, నాణ్యమైన ఆరోగ్య సేవల గురించి అవగాహన కల్పించారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాలు, అందరికీ ఆర్థిక భారం లేకుండా ఆరోగ్య సేవలు అందించాల్సిన అవసరం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.ప్రవీణ్ కుమార్, సీ.ఎస్.సుమన్ మోహన్ రావు, లోక్ అదాలత్ సభ్యులు .చింతోజు భాస్కర్, .ఆడెపు వేణు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, ప్యానెల్ న్యాయవాది.అరుణ, %ూా%, ఆర్ బి ఎస్ కే డా.నయీం జా, పారా లీగల్ వాలంటీర్స్ విక్రమ్, సింధుజ, వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 12 ( ప్రజాజ్యోతి):** స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలకు చెందినవిద్యార్థిజాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహంతో పాటు వనరులు కల్పించాలన్నారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయని, ఇటీవల కాలంలో ఆదిలాబాద్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థి కే.స్వరన్, 10వ తరగతి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో రజత, కాంస్య పతకాలను గెలుచుకొని త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికే పట్టం కట్టండి

## ప్రచారంలో దూసుకుపోతున్న ఎడ్ల అర్చన అంజిరెడ్డి



**తిమ్మాపూర్ డిసెంబర్12 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలో రెండవ దశకు సంబంధించిన గ్రామపంచాయతీ ఎలక్షన్లలో నాలుగవ వార్డులో పోటీ చేస్తున్న ఎడ్ల అర్చన అంజిరెడ్డి గారి గౌను గుర్తు తో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు నాలుగో వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్డు లైటింగ్ సక్రమంగా ఉండేలాగా ఎప్పటికప్పుడు గమనిస్తూ వార్డులోని ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని అలాగే వార్డులో ఉన్నటువంటి ప్రజల సొంత సమస్యలను కూడా తీర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తామని నాలుగవ వార్డు అభ్యర్థి ఎడ్ల అర్చన అంజి రెడ్డి గారు తెలిపారు. తమకు ఒక అవకాశం ఇచ్చి గౌను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాల్గవ వార్డులో ఉన్న ప్రజల సేవ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

# రామగిరిలో ముగిసిన జీపీ ఎన్నికలు

**- 16లో 14 గ్రామాలకు జరిగిన సర్పంచ్ ఎన్నికలు**

**- పెద్దంపేట మినహా పూర్తైన ఎన్నికలు**

**రామగిరి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా ముగిశాయి. అధికారికంగా వెలువడిన ఫలితాలతో మొత్తం 16 గ్రామాలలో 14 గ్రామాలకు నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొత్త సర్పంచులు ఎన్నికయ్యారు. చందనాపూర్ గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం కాగ, రత్నాపూర్ గ్రామానికి తాజా మాజీ సర్పంచ్ మళ్ళీ ఎన్నికయ్యారు. పెద్దంపేట గ్రామ ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నిలిపివేయడంతో అక్కడ సర్పంచ్ ఎన్నిక ఇంకా జరగలేదు. మిగతా గ్రామాల్లో విజయం సాధించిన అభ్యర్థుల పేర్లు ఈ విధంగా ఉన్నాయి. రత్నాపూర్ గ్రామ సర్పంచ్‌గా పల్లె ప్రతిమ పీవీ రావు ప్రజాభిమానాన్ని సొంతం చేసుకోగా, పన్నూరులో చిందం మహేష్ ఘన విజయాన్ని నమోదు చేశారు. కల్వచర్ల గ్రామంలో రెండ్ల శారద ఆధిక్యంలో నిలిచారు. బుధవారం పేట ప్రజలు కన్నూరి రవిందర్ కు పట్టం కట్టగా, నవాబ్ పేట నివాసులు రొడ్డ మౌనికకు అధికారం అప్పగించారు. లొంకా కేసారం గ్రామంలో వీరగోని రమాదేవి, లద్నాపూర్‌లో వనం రామచంద్రరావు, ఆదివారం పేటలో ఇల్లందుల సంజీవ్ సర్పంచ్ పదవికి ఎన్నికయ్యారు. నాగేపల్లిలో కొండవేన దివ్య (రజిత) ఆధిక్యం సాధించగా, బేగంపేట ప్రజలు మంథని చంటిను ఎన్నుకున్నారు. రాజాపూర్ గ్రామంలో పుల్లెల భగ్యలక్ష్మి కొమురయ్య, ముస్త్యాలలో సుంకరి మహేందర్, సుందిళ్లలో ముస్కుల నరేందర్ రెడ్డి విజయం సాధించారు. జల్లారం గ్రామంలో తాంద్ర యమునా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. మొత్తం మీద రామగిరి మండలంలో ప్రజలు తమ గ్రామాల అభివృద్ధి కోసం నూతన నాయకత్వానికి అవకాశమిస్తూ స్పష్టమైన తీర్పునిచ్చారు. కొన్ని గ్రామాల్లో పోటీ ఉత్కంఠభరితంగా సాగగా, ఎన్నో చోట్ల సమీక్షిత మెజారిటీతో కొత్త సర్పంచులు విజయం సాధించినట్లు అధికారిక సమాచారం తెలియజేస్తోంది.

# పల్లిమక్త లో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఘన విజయం



**కోనరావుపేట: డిసెంబర్.12(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఇందులో జరిగిన ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక, బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జిన్నా అనూష 114 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ప్రత్యర్థులపై స్పష్టమైన మెజార్టీతో గెలిచిన ఆమె విజయం గ్రామంలో ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది. అలాగే ఉప సర్పంచ్ గా వాసంపల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాణసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యమని కొత్తగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి జిన్న అనుష అనిల్ కుమార్ తెలిపారు ఈ విజయోత్సవ ర్యాలీలో వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.,

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎరవెల్లి విజయ్



**కోనరావుపేట:డిసెంబర్.12(ప్రజాజ్యోతి):** సేవాయఃాత్ వ్యవస్థాపకునిగా, యువజన సంఘాల మండల అధ్యక్షునిగా, సుద్దాలలోని ప్రభుత్వ పాఠశాలలకు విద్యా కమిటీ చైర్మెన్ గా సేవలందించిన కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎరవెల్లి విజయ్, నిన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా ఎన్నికైతనప్రత్యక్షరాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంతకుముందు గ్రామ ఎం పి టి సి గా సేవలందించిన ఎరవెల్లి రాజయ్య రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని నేడు వార్డు సభ్యునిగా ఎన్నికైన విజయ్ ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్, కచ్చ కాయల ఎల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులు, విద్యార్థి సంఘ నేతలు అభినందించారు.

## సింగరేణి లో కొనసాగుతున్న రక్షణ పక్షోత్సవాలు



**గోదావరిఖని , డిసెంబర్ 12(ప్రజా జ్యోతి):** సింగరేణి లో 56వ రక్షణ పక్షోత్సవాలు కొనసాగుతున్నాయి.ఆర్జీవన్ జిడికె 2అండ్2ఏ ఇంక్లైన్ లో నిర్వహించిన ఈ పక్షోత్సవాలకు తనిఖీ కన్వీనర్ శ్రీనాద్ ఏజియం (సి.యం.సి) కార్పోరేట్ హాజరై రక్షణ పట్ల ఉద్యోగులకు రక్షణ సూత్రాలు జాగ్రత్తలు తెలిపారు.ఈ సందర్భంగా రక్షణ పక్షోత్సవాల సంవత్సరంలో ఒక సారి కాకుండా ప్రతి ఒక్కరు రక్షణ పై ఆలోచన చేసి ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.రక్షణ పై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు.రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు ప్రధానం చేశారు.రక్షణ కమిటీ సభ్యులు జిడికె 2అండ్2ఏ ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ లో పని ప్రదేశాలను తనిఖీ చేశారు.రక్షణకు సంబందించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో జి ఎం డి.లలిత్ కుమారు,సేఫ్టీ జియం ఎస్.మధుసూదన్, సీఎం ఓ ఏ ఐ ప్రతినిధి పొనగోటి శ్రీనివాస్,మడ్డి ఎల్లయ్య,ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ,ఏరియాసేఫ్టీఅధికారిసాయిప్రసాద్,ఏజంట్డి.రమేష్,గనిమేనేజ ర్ యస్.కే.అల్లాఉద్దీన్,స్టాటుటరి మేనేజర్ డి.రమేష్,తనిఖీ కమిటి సభ్యులు,ఎస్.లక్ష్మణ్,వి.రాధకృష్ణ,ఎండి.అప్సర్‌పాషా,ఎం.కిరణ్‌కుమార్,ె కఅమర్‌నాథ్,జె.శ్రీనివాసరావు,పి.ఆదినారాయణ,టీ.రాజన్న,ఏ.రాజు,ే ఎఫ్ట్ ఆఫీసర్.మీ.జాన్సన్,వెల్ఫేర్ ఆఫీసు డి.గణేష్,పిట్ ఇంజనీర్ కల మల్లేష్,డి.వెంకటేశ్వర్లు,ఎండిసల్మాన్‌ఖాన్,జి.కుమారస్వామి,పి.వెంకట్రా వు జు.సర్వే ఆఫీసర్ మరి ఇతర ఆఫీసర్లు,ఫిట్ సెక్రటరి పొన్నాల వెంకటయ్య,కారం పొడి వెంకన్న పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):**?రేకుర్తి లో శుక్రవారం



అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏడుగురు కన్నె స్వాములు తొలిసారి అయ్యప్ప మాల తీసుకొని రేకుర్తిలోని రాజశ్రీ కన్వెన్షన్ లో పాలేపు రాముశర్మ కరములచే అయ్యప్పమహాపడిపూజఅంగరంగవైభవంగానిర్వహించారు.ముందుగా గణపతి పూజ తో ఆరంభమైంది. గణపతి అష్టోత్తర, సుబ్రహ్మణ్య స్వామి అష్టోత్తరం, అయ్యప్పస్వామి కి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రేకుర్తి మార్మోగింది. ?ఈ మహాపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**వేములవాడ, డిసెంబర్, 12: (ప్రజాజ్యోతి):**వేములవాడ అర్బన్



మండలం కొడుముంజ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వేముల నాగరాజ్,మాజీ సర్పంచ్ పెద్ది నవీన్ లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.నూతనంగా ఎన్నికైన కొడుముంజ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధిలో. సర్పంచ్ .వార్డు సభ్యుల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ వార్డు సభ్యుల పాత్ర కీలకమని పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో .నూతనంగా గెలుపొందిన .కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ .ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు .శుక్రవారం రోజున ఘనంగా శాలువలతో. సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. రాజనవేన సదయ్య .వ్యవసాయ మార్కెట్. చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపీఏహాఫ్ సెంచరీతొలిదశలో గెలిచిన 50,మంది సర్పంచ్ లు

**-32 స్థానాల్లో రెండో స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థులు**

**-గతంతో పోలిస్తే అనూహ్యంగా పెరిగిన బీజేపీ**

**-చక్రం తిప్పిన బండి సంజయ్**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది. కరీంనగర్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీ బలపర్చిన దాదాపు 50 మంది నాయకులు సర్పంచులుగా గెలిచి రికార్డు సృష్టించారు. వాస్తవానికి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఈ స్థాయిలో బీజేపీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్న దాఖలాల్లేవు. గత ఎన్నికల్లో 22 మంది మాత్రమే బీజేపీ నుండి గెలిచిన సర్పంచులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తొలి దశ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు 200లోపు పంచాయతీల్లో మాత్రమే గెలుపొందగా, అందులో 50 మంది ఒక్క కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే గెలవడం విశేషం. వీరిలో కొందరు ఇండిపెండెంట్లు పోటీ చేసి గెలిచి ఆ తరువాత బీజేపీలో చేరిన వారు సైతం ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కోసం నిరంతరం పనిచేసే సామాన్య కార్యకర్తలను మాత్రమే బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులుగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిలబెట్టారు. బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా గెలిచేందుకు సాధారణ కార్యకర్తలు ఊరూరా తిరిగి ప్రచారం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు. తన గెలుపుకు కారణమైన కార్యకర్తల రుణం తీర్చుకుంటానని చెప్పిన బండి సంజయ్ తొలి దశ ఎన్నికల్లో సర్పంచ్ బరిలో దిగిన కార్యకర్తలందరికీ ఆర్థిక సాయం అందించారు. కరపత్రాలను ప్రింట్ చేయించి ఆయా గ్రామాలకు పంపించారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా ఇంఛార్జీలను నియమించి కార్యకర్తలను సర్పంచులుగా గెలిపించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయించారు. పలుమార్లు పోలింగ్ బూత్ అధ్యక్షులతో, మండల,జిల్లా స్థాయి నాయకులతో, పోటీ చేస్తున్న అభ్యర్థులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ పోల్ మేనేజ్ మెంట్ దిశా నిర్దేశం చేశారు. తొలిదశలో 160 గ్రామాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను సర్పంచులుగా నిలబెడితే వారిలో దాదాపు 50 మంది గెలిచారు. మరో 36 మంది అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయి రెండో స్థానంలో నిలిచారు. మరో 22 చోట్ల ఉప సర్పంచులుగా ఎన్నికయ్యారు. మరోవైపు ఈనెల 14న రెండో దశ, 17న మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుండటంతో ఆయా ప్రాంతాల్లోనూ బీజేపీ బలపర్చిన అభ్యర్థులను అత్యధికంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలిపించుకునేందుకు బండి సంజయ్ కసరత్తు చేస్తున్నారు. బీజేపీ బలోపేతం కోసం, తన గెలుపు కోసం పనిచేస్తున్న ఆయా కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా గెలిపించుకోవడం ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీని తిరుగులేని శక్తిగా అవతరింపజేసి%ా%రాబోయే కాలంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని బండి సంజయ్ భావిస్తున్నారు. రెండో, మూడో దఫా ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల్లో ఎంత మంది గెలిచే అవకాశాలున్నాయి? ఎన్ని చోట్ల మరింత కష్టపడితే గెలిచే అవకాశముంది? ఏయే గ్రామాల్లో ప్రత్యర్థులకు ధీటుగా ఎన్నికల ప్రచారం చేస్తే, ఆర్థిక సాయం అందిస్తే గట్టెక్కే అవకాశం ఉందనే అంశంపై సర్వే నివేదికలు తెప్పించుకుని అధ్యయనం చేసిన బండి సంజయ్ ఈ మేరకు మండలాల వారీగా నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా గ్రామాల అభివృద్ధికి నయాపైసా కూడా ఇయ్యకపోవడమే ఇందుకు కారణమని భావించిన ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల అభ్యర్థులు సైతం గెలిచిన తరువాత బీజేపీలోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. బండి సంజయ్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రంతో మాట్లాడి అత్యధిక నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొచ్చే అవకాశముందనే ఉద్దేశంతోనే వారంతా బీజేపీలో చేరి తమ తమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని భావిస్తున్నారు. వారిలో పలువురు జిల్లా బీజేపీ నేతల ద్వారా బండి సంజయ్ తో సంప్రదింపులు చేస్తున్నారు. సంజయ్ సైతం... గ్రామాల అభివృద్ధిపై తాను ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ రూపాల్లో నిధులు తీసుకొస్తానని పలుమార్లు చెప్పడంతో బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

## తల్లి పైన కూతురు విజయం

**ప్రజా జ్యోతి రూరల్ ప్రతినిధి డిసెంబర్ 12:** కోరుట్ల మండలంలోని తిమ్మయ్యపల్లి గ్రామ సర్పంచ్ గా తల్లి గంగవ్వ పై కూతురు పల్లెపుసుమ అశోక్ గెలుపొందారు. సర్పంచ్ గా ఎన్నికైన సుమ కొన్నాళ్ల కిందట అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమ వివాహం చేసుకోగా ఇరు కుటుంబాల మధ్య విభేదాలు వచ్చాయి. కాగా సర్పంచ్ ఎన్నికల్లో తల్లి,కూతురు పోటీపడ్డారు.





# నూతన గ్రామ సర్పంచుల సన్మాన కార్యక్రమం

- ప్రతిపక్షాలు ఎన్ని ప్రలోభాలకు గురిపెట్టిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల,డిసెంబర్ 12 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో జిఎస్ గార్డెన్ లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం ల ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇట్టికార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడ కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, లు విచ్చేశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన సర్పంచులను, ఉపసర్పంచులను, వార్డు మెంబర్లను,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శాలువాలతో సన్మానించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో 78 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 44 స్థానాల్లో గెలుచుకోవడం జరిగిందన్నారు. కోరుట్ల మండలం తిమ్మాయిపల్లి, అయిలాపూర్, కల్లూరు, ధర్మారం, వెంకటాపూర్, చిన్న మెట్పల్లి ,మోహన్ రావు పేట, వంటి కీలక గ్రామాలతో పాటు మెట్పల్లి మండలంలోని వెల్లుల, బండలింగాపూర్, రామలచ్చక్క పేట, జగ్గాసాగర్, మల్లాపూర్ మండలంలోని పాత దామరాజ్ పల్లి, గోధూర్, శ్రీరాంపూర్, వాల్గొండ తండా నడి, కొత్త ధాన్రాజు పల్లి, ఇబ్రహీంపట్నం మండలం పకీర్ కొండాపూర్, వేముల కుర్తి, వంటి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందని ఇందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిదర్శనం అన్నారు వేంపేట గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం కాకుండా ఎల్లమ్మ గుడి వద్దకు రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారానే అక్కడ ప్రత్యర్థి అభ్యర్థులు ఎంత ఖర్చు పెట్టినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం అభినందనీయం గోధూర్ గ్రామ సర్పంచ్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా 1800 ఓట్ల మెజార్టీతో సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం జరిగిందని నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం అనునిత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే ధ్యేయంగా పని చేయడం ద్వారానే ఈనాడు ఆయన అంత మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. వేంపేట గ్రామంలో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం ప్రతిపక్షాలు ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనునిత్యం గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయడమే కాకుండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయించడం ద్వారానే అక్కడ ఆయన గెలుపొందడం జరిగిందన్నారు కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లి గ్రామంలో తల్లి కూతుర్ల మధ్య బిఆర్ఎస్ పార్టీ చిచ్చుపెట్టి తల్లిని బలవంతంగా పోటీ చేయించడం జరిగిందన్నారు అయినా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించడం జరిగిందన్నారు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో జనరల్ స్థానం అయినప్పటికీ అక్కడ బీసీ అభ్యర్థిని నిలబెట్టి 570 కోట్ల మెజార్టీతో బీసీ అభ్యర్థి రామకృష్ణ గెలుపొందడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంఘ భవనాలకు నిధుల మంజూరు చేయడమే ఇట్టి గెలుపుకు నిదర్శనం అన్నారు అహంకారం అధికారం పనికిరాదని అహంకారం అధికారంతో రాజ్యాలు అధికారాలు కోల్పోతారన్నారు ముత్యంపేట గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం గ్రామానికి సంఘ భవనాల నిధులు మంజూరుకు ఎందుకు కారణమన్నారు ఫకీర్ కొండాపూర్ గ్రామంలో 30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామంలోని సంఘ భవనాలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ఎందుకు నిదర్శనం అన్నారు రాబోయే స్థానిక సంస్థలు జడ్పిటిసి ఎంపీటీసీ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జరిపిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ వెల్లుల నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన వ్యక్తి అనునిత్యం గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం తపనపడే వ్యక్తి కాబట్టి ప్రతిపక్షాలు ప్రజలను ఎన్ని ప్రలోభాలకు పాడిచేసిన ఆయన గెలుపు ఎవరు ఆపలేకపోయారని అభివృద్ధి సంక్షేమము ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకుంటారని కావున ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు వేంపేట గ్రామంలో కూడా ప్రతిపక్షాలు ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిపెట్టిన అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక్క రూపాయి ఖర్చు చేయకుండానే గెలుపొందడం ఆయన గ్రామానికి చేస్తున్న సేవ ఎందుకు కారణమన్నారు నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ప్రతి ఒక్కరూ కూడా అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని కావున ప్రతి ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డిమల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విజయభేరి మోగించిన సర్పంచులు

**కోరుట్ల రూరల్ ప్రజా జ్యోతి ప్రతినిధి డిసెంబర్ 12:** కోరుట్లమండలంలోని సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ 7స్థానాలుబిఆర్ఎస్ 6 స్థానాలుబిజెపి 2 స్థానాలను కైవసం చేసుకోగా తిమ్మయ్య పల్లి గ్రామ సర్పంచ్ గా పల్లపు సుమలత అశోక్, ధర్మారం సర్పంచ్ అభ్యర్థిగా దూడ రంజిత్ రెడ్డి, కల్లూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చిట్నేని లత రమేష్, సర్పరాజు పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నత్తి రాజ్ కుమార్, మాదాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భూలక్ష్మి దేవేందర్, చిన్నమెటుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎండి రహీం, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ధ్యాగ గంగాధర్, సంగం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చీటీ స్వరూప వెంకట్రావు, నాగుల పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కేతిరెడ్డి గంగాజల భాస్కర్ రెడ్డి, జోగినపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బద్దం తిరుపతిరెడ్డి, గుమ్లాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రావుట్ల ప్రవంతి శ్రీకాంత్, యూసఫ్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పల్లి రాణి రాజు, పైడిమడుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బదుగు భూమేష్, మోహన్ రావుపేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సరికెల్ల లతిక నరేష్ , అయిలాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ధ్యావనపల్లి రామకృష్ణ లు గెలుపొందగా కార్యకర్తల సంబరాలు అంబరాన్నంటాయి .

## ఓటు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటాం

- ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం
- నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- ఆదరించి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధిక శ్రీనివాస్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 13:** ఓటు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటామని ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని నూతనంగా ఎన్నికైన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 250 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ గణపురం ప్రజలు తమను ఆదరించి ఆశీర్వదించారని మొదటిసారి సర్పంచ్ గా ఎన్నికైనందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తమ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్నేహితులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా రాధిక శ్రీనివాస్ లు అన్నారు. రాబోయే రోజుల్లో గణపురం మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

## సర్పంచ్ గా గెలిచినా రాయపురం రమ్య కి అభినందనలు

**మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్**

**వర్ధన్నపేట, డిసెంబర్ 12 ప్రజా జ్యోతి :** స్థానికసంస్థలఎన్నికల్లోసత్తా చాటిన మహిళా వర్ధన్నపేట నియోజకవర్గం లోని కాట్రాల గ్రామంలో లో సర్పంచ్ అభ్యర్థి గా రాయపురం రమ్య గెలుపు ఖరారు అవ్వడం తో గ్రమంలో జరిగిన విజయోత్సవాల్లో పాల్గొని సర్పంచ్ గా ఎన్నికైనా రాయపురం రమ్య ని అభినందించి శు భాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు %డ% తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ ఈ సందర్భంగా మాట్లాడుతు ఒక చదువుకున్న మహిళ,ఎస్టి సామాజిక వర్గానికి చెందిన మహిళగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావడంతో సుమారు 30నుండి 40 మంది యువకులు రమ్య వెంట ఉండి పైసా ఖర్చు లేకుండా, స్వచ్ఛందంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను, పేద ప్రజలకు వారు చూపించే ప్రేమను, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయానికి నందు పలికిన గ్రామ యువత కు ప్రతేక ధన్యవాదములు తెలిపారు, ఈ విజయానికి కారకులైన మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు , మార్తినేని ధర్మ రావు డాక్టర్ టీ రాజేశ్వర్ రావు, రాష్ట్ర మహిళా మోర్చా గార్లపాటి మంజుల రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతి రెడ్డి,బన్న ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ జలగం రంజిత్ రావు, జిల్లా నాయకులు జడ సతీష్, కాట్రాల గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.